Downloaded from www.tsupdate.in

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21

**తరగతి: 4** **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 3. వినాయక చవితి**

కింది పేరాను చదువండి. ఐదు ప్రశ్నలు తయారు చేయండి.

వినాయకచవితి రోజున మట్టితో చేసిన వినాయకుని విగ్రహానికి పూజలు చేయడం ఆచారం అయింది. వినాయకచవితి రోజున పూలతోబాటు ప్రత్యేకంగా ఇరవై ఒక్క రకాల ఆకులతో పూజ చేస్తారు. వినాయకునికి ఇష్టమైన ఉండ్రాళ్ళు, లడ్డూలు, కుడుములు, పండ్లు నైవేద్యంగా సమర్పిస్తారు. గణపతి నవరాత్రి వేడుకలను గొప్పగా చేస్తారు. తర్వాత వినాయక విగ్రహాలను ఘనంగా ఊరేగిస్తారు. దగ్గరలోని సముద్రం, నది, చెరువు లేదా బావి నీటిలో నిమజ్జనం చేసి పండుగను ముగిస్తారు.

1.

2.

3.

4.

5.

## స్వీయరచన

1. వినాయకున్ని ఆకులతో పూజిస్తారు కదా! అట్లే పూలతో జరుపుకునే పండుగ ఏది? ఆ పండుగను ఎట్లా జరుపుకుంటారో రాయండి.

Downloaded from www.tsupdate.in

Downloaded from www.tsupdate.in

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21

**తరగతి: 4** **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 3. వినాయక చవితి**

## అభ్యసన కృత్యాలు

### ధారాళంగా చదువడం, అర్థం చేసుకొని చెప్పడం, రాయడం

అ) పాఠం చదువండి. కింది విషయాలు ఏ ఏ పేరాల్లో ఉన్నాయో గుర్తించండి. ఆ పేరా సంఖ్యను పట్టికలో రాయండి.

| విషయం | పేరా సంఖ్య |
|---|---|
| 1. వినాయకుని పూజా కార్యక్రమం<br>2. హిందూముస్లింల మతసామరస్యం<br>3. గణేశుని ఉపాయం<br>4. వినాయకుని పుట్టుక | |

ఆ) కింది పేరాను చదువండి. గీతగీసిన పదాలు తారుమారై ఉన్నాయి. వాటిని ఉండవల్సిన చోట ఉంచి చదువండి, తిరిగి రాయండి.

ఒక చవితినాడు వినాయకుడు దేవతల పూజలందుకొని <u>చంద్రుడు</u> వస్తున్నాడు. దారిలో వినాయకుని బాన పొట్టను చూచి <u>పురాణాలు</u> నవ్వాడట. దానికి కోపించిన పార్వతీదేవి చవితినాడు చంద్రుణ్ణి చూసినవారికి <u>పూజాక్షతలు</u> వస్తాయని శపించింది. దానికి భయపడిన మునులు, దేవతలు <u>తిరిగి</u> చేయమని కోరారు. పూజచేసి <u>నీలాపనిందలు</u> తలపై ఎవరు చల్లుకుంటారో వారికి ఎలాంటి నీలాపనిందలు రావని చెప్పినట్లు <u>శాపపరిహారం</u> చెబుతున్నాయి.

Downloaded from www.tsupdate.in

Downloaded from www.tsupdate.in

# మూల్యాంకన కృత్యాలు

అ) కింది పేరాను చదువండి. ఇచ్చిన వాక్యాలను పొడిగించండి.

వినాయకుని పుట్టిన రోజున వినాయక చవితి పండుగ జరుపుకుంటాం. గజాననుడు గణాలకు అధిపతి అయినందువల్ల గణపతి అని అంటారు. విశిష్టమైన నాయకుడైనందు వల్ల వినాయకుడు అని అంటారు. విఘ్నాలకు అధిపతి అయినందువల్ల విఘ్నేశ్వరుడు అని అంటారు. బాన వంటి పెద్ద పొట్ట కలిగినందువల్ల లంబోదరుడు అని అంటారు.

1. గణేశుణ్ణి గణపతి అంటారు. ఎందుకంటే ..........................................................
2. గణేశుణ్ణి లంబోదరుడు అని అంటారు. ఎందుకంటే ................................................
3. వినాయకచవితి పండుగ ఎప్పుడు జరుపుకుంటామంటే ..............................................
4. గణేశుణ్ణి విఘ్నేశ్వరుడని ఎందుకంటారంటే ......................................................
5. గణేశుణ్ణి వినాయకుడని ఎందుకంటారంటే ........................................................

ఆ) ఈ కింది పేరాను చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

ఆశ్వయుజ మాసం శుద్ధ దశమి రోజున దసరా పండుగ జరుపుకుంటాం. రాముడు రావణాసురున్ని సంహరించింది ఈ రోజే. మహాభారతంలో పాండవులు జమ్మిచెట్టు మీద దాచిపెట్టన ఆయుధాలు తీసింది ఈ రోజు. ఈ రోజును విజయదశమి అని పిలుస్తారు. దసరా పండుగ నాడు పాలపిట్టను చూస్తాం. జమ్మిచెట్టుకు పూజ చేస్తాం.

1. దసరా పండుగ ఎప్పుడు జరుపుకుంటాం?

2. దసరా పండుగకు మరో పేరు?

3. జమ్మిచెట్టుకు ఏ రోజు పూజ చేస్తాం?

4. పై పేరాలో ఎవరు ఎవర్ని సంహరించినారు?

5. పాండవులు ఆయుధాలను దాచిపెట్టింది ఎక్కడ?

Downloaded from www.tsupdate.in

Downloaded from www.tsupdate.in

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21

**తరగతి: 4** **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 3. వినాయక చవితి**

# అభ్యసన కృత్యాలు

## స్వీయరచన

అ) వినాయకచవితి పండుగను ఎందుకు జరుపుకొంటారు? మీ సొంతమాటల్లో రాయండి.

______________________________

______________________________

______________________________

______________________________

ఆ) వినాయకుని విగ్రహాలను మట్టితోనే ఎందుకు చేయాలి?

______________________________

______________________________

______________________________

______________________________

ఇ) మీ ప్రాంతంలో వినాయకచవితి ఉత్సవాలను ఎట్లా జరుపుకొంటారో రాయండి. ఆ రోజు మీరేం చేస్తారు?

______________________________

______________________________

______________________________

______________________________

Downloaded from www.tsupdate.in

Downloaded from www.tsupdate.in

## మూల్యాంకన కృత్యాలు

1. వినాయకచవితి పండుగను ఎట్లా జరుపుకుంటారో తెలుసుకున్నారు కదా! అట్లే మీకు ఇష్టమైన పండుగ ఏది? ఈ పండుగను మీరు ఎట్లా జరుపుకుంటారో మీ సొంతమాటల్లో రాయండి.

2. మట్టితో చేసిన వస్తువులను వాడడం వల్ల కలిగే లాభాలు ఏమిటి?

www.tsupdate.in

Downloaded from www.tsupdate.in